# ఆమె తార ఐంది. మరి నేనో?

'అప్పటినుంచి ఇప్పటివరకు నేను వ్యభిచారినా అన్న సంశయం నన్ను వేధిస్తూనేవుంది. కాంచన లత ఇప్పుడు సుప్రసిద్ధతార అయింది. కాని ఆమెకు నాయెడల పూర్వపు విశ్వాసం పూర్తిగావుంది. అయితేనేం? లోకులదృష్టిలో నేను వ్యభిచారినే!

రచయిత:

## కొత్తపల్లి శ్రీరామమూర్తి, యల్.యమ్.ఇ.

నన్నుచూస్తే అందరకూ హేళనగా వుండేది. చిన్నప్పటినుంచినన్ను వంకెత్తువామనగాయని ఉడికిస్తో వుండేవారు. నేను వంటరిగా వుండటానికి కారణం లేకపోలేదు.

మా తాతలు అందరితాతలలాగా మోసంచేసి ఆస్తులు-పాపాన్ని పెంచినట్టు- పెంచలేదు. మానాన్న వున్నది కాస్తా అన్యాయస్థానాల్లో న్యాయంకోరకు వెతికి పాడుచేసాడు.

నాదీనస్థితి నేను అవగాహనం చేసుకొనే ఎవరితోను జతకట్టే వాణ్ణికాను. ఎంచేతనంటే జోగి జోగీ రాసుకుంటే బూడిదరాలుతుందని పేదలతో నేస్తం కట్టలేదు. ధనవంతులతో నేస్తం కడితే ఆత్మస్వాతంత్ర్య కాస్తా హరించిపోతుంది, పూర్తి భావదాసుణ్ణి అయిపోతానేమో నన్న భయం. అందుచేత ఎప్పుడూ ఎవరితోనూ జాస్తీగా మాట్లాడేవాణ్ణి కాను.

ఎంత బీదవాడినైనా సాంప్రదాయానుసారంగా బాల్యంలోనే ఒక గుదిబండ మెడకు చుట్టుకుంది.

చిన్నతనంలోనే అర్ధాంగి అందుబాటుకివచ్చింది. కాని తోటి విద్యార్థులకు తెలిస్తే పళ్లు పెకిలిస్తారన్న ఉద్దేశంతో జందెం మొలలో కట్టి పెండ్లి కాలేదని బుకాయించేవాణ్ణి. అప్పటప్పట పిల్లలుకల పెద్దమనుష్యులు వచ్చి నన్నుచూచి సంతోషంతో పోయేవారు వారి అమ్మాయికి తగిన వరుణ్ణి అనుకుంటూ. కాని తీరాచూస్తే వారి ఆశలు అన్నీ గగనకుసుమాలయ్యేవి.

మొత్తంమీద నా విద్యార్థిదశ చిత్రంగా సమాప్తమైయింది. పెద్దకాలేజీలో నాలుగేళ్లు చదివి నా నాస్నేహితుడని చెప్పుకోదగ్గ వ్యక్తి ఒక్కడూ లేడు.

బి.యే. డిగ్రీ చేతికివచ్చింది. ఈ డిగ్రీ చంకనపెట్టుకొని నేను ఎక్కని గుమ్మంలేదు, తిరగని ఆఫీసులేదు. నావంకెత్తు వామనగాయతనమే నాకిప్పుడు ఎదురుచుక్క అయింది. ఆశ్రయించడానికికూడా ఎవడూ కనుపించలేదు. లంచమివ్వడానికి పైకం నాస్తి.

ఆత్మాభిమానం చచ్చింది. ధనికుల పాదాలకు వంగివంగి సలాములుచేస్తేనేకానినావ నడిచేటట్టులేదు. గాడ్‌ఫాదరు లేడు. లేందే ఎక్కడా ఉద్యోగాలు దొరకవన్న సంగతి నిర్ధారణ అయిపోయింది.

మానాభిమానాలు మంటకలపి, కనపడ్డవాళ్ళందరకు నమస్కారబాణాలు విడవగా విడవగా తుదకు ఏదో చిన్న ఉద్యోగం-అదీ తాత్కాలిక ఉద్యోగం-దిక్కింది. రెండు నెలలకే ఆ ఉద్యోగం వూడిపోయింది.

ఇట్లాగే కొంతకాలంవరకు పల్టీలుకొడుతూ సుడిగుండాలలో మునిగి తేలుతూ కాలంగడిపాను. నాకు ఉద్యోగం లేనిరోజులలో ఊరికే కూర్చోలేక అందరికన్నా తీసిపో

తానా అన్న అహంభావంతో, సినీమాలమీద పెద్దపెద్ద విమర్శలు బనాయించేవాణ్ని, ఒక పత్రికాధిపతి ప్రాపకం సంపాదించి. నా పేరు కొంచెం నలుగురిలోనూ నలిగింది. వాక్చలన చిత్రవిమర్శకాగ్రేసర చక్రవర్తినని నన్ను ఉడికిస్తూవుండే వారు నా పూర్వసహపాఠకులు.

నేను ఉద్యోగం లేకండా పెళ్లాంబిడ్డలతో అవస్థపడుతూవున్న సమయంలో ఒక కలకత్తా ఫిలిం కంపెనీవారు తమకు ప్రతినిధులు కావాలని హిందూపత్రికలో ప్రకటన వేశారు.

ఆ ప్రకటనచూచి సంతోషంతో పొంగిపోయాను. నాకున్న అఖండప్రజ్ఞ చూపి ఆ ఉద్యోగం కొట్టవచ్చునని మురిసిపోయాను. వెంటనే కొంతమంది పత్రికాధిపతులవద్ద ప్రశంసాలేఖలు పుచ్చుకొని అప్లికేషనుకి జోడించి పంపాను.

ఆంధ్రదేశంనుండి ఆపదవికి దరకాస్తు పెట్టుకున్న ధన్యజీవులలో డిగ్రీఉన్న భాగ్యశాలిని నేనుఒక్కడనే. అందుచేత ఆ ఉద్యోగం సునాయాసంగా నాకు లభించింది.

నన్ను ఆంధ్రా జిల్లాల రిప్రజంటేటివ్‌గా నియమించారు. నాపని వారుతీయబోయే తెలుగు చిత్రాలకు తారలను వెతికి బుక్ చేయడం :

ఇంతవరకూ పరస్త్రీలతో- అందులోను కళాప్రియలతోను, నటీమణులతోనూ ఎన్నడూ కలసిమెలసి తిరిగిన పక్షినికాను నేను. నటనటీమణులంటే అరికాలుమంట నెత్తికెక్కేది. విశేషించి నాటకాల్లో పాల్గొని శీలాన్ని కాపాడుకోవచ్చునని ఉపన్యాసాలు చెప్పేవారందరు చవటలనీ, నాటకాల్లోను సినీమాల్లోను కాలుపెట్టినవారు బురదలో కాలుపెట్టినవారని అభిప్రాయపడేవాణ్ని. వారు నాకు అంత పెద్దజీతం యిచ్చి యింతచిన్నపని చేయమని అడగటం ఆశ్చర్యమయింది. పొట్టకూటికి ఎట్టిపనికైనా సిద్ధపడక తీరిందికాదు. ఎవరిని రోతగా చూచేవాణ్నో వారినే దర్శింపవలసివచ్చింది.

సరేనని మాకృష్ణాజిల్లాలో పేరుపడిన నటీనట బృందాన్నంతా గాలించేశాను. ముక్కు ముఖం తీరుగా వున్న చకోరాక్షు లందరి

ఆంధ్రప్రభ
1941 మార్చి 9-వ తేది

"ఆంధ్రభూమి సంపాదకులు ఆండ్ర శేషగిరిరావుగారు వ్రాసిన 'ఆంధ్రరమణీమణులు' అనే గ్రంథం ఒకటి రెండుభాగాలు ఆంధ్రప్రభకు చేరినాయి.

మొదటిభాగంలో రుద్రమ్మ, నాగమ్మ, గణపమ్మ మొదలైన తొమ్మండుగురు రమణీమణుల చరిత్రలూ- రెండవ భాగంలో ఏడుగురు నారీమణుల చరిత్రలూ ఉన్నాయి.

స్త్రీలనే దేవతలుగా ఆరాధించే భారతదేశంలో పురుషులు స్త్రీ స్వభావాన్ని అనుమానించి వారిపై అనేక నిర్బంధాలు పెట్టినందువలన స్త్రీలు విద్యావికాసములు లేక సంఘసేవకుగాని, దేశసేవకుగాని పనికిరాక పరాభవింపబడి వున్నారు. అందువలన భారతదేశ స్త్రీలకు పూర్వవైభవమూ, ఉచ్చస్థితీ కలగాలంటే ప్రతియువతీ, భారత నారీమణీమణులను వీరవనితలనుగురించిన కథలు తెలుసుకోవాలి. అందువలన వారు ఉన్నతాదర్శాలు ఏర్పరుచుకుని అభివృద్ధి చెందగలుగుతారు.

కాబట్టి మహిళాభివృద్ధికోరే ప్రతీస్త్రీ ప్రోత్సాహకరమైన యీ గ్రంథాలనూ తప్పకుండా చదివితీరాలి. యువతులకు కూడా అర్థమయేలాంటి సులభశైలిలో గ్రంథకర్త ఈకథలను రచియించియున్నారు"

ఒక్కొక్కభాగం ఎనిమిదేసి అణాలు
(పోస్టుఖర్చులు ప్రత్యేకము)

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి, మదరాసు.

బొమ్మలు తీసుకున్నాను. పాటపాడే కోకిలగాత్రులను చూచివచ్చాను. ఆంధ్రాపారిస్ అను పేరుగాంచిన తెనాలిలోవున్న కళారాధకు లందరిని దరిబెట్టి చూచాను.

పంతులుగారూ! మాఅమ్మాయినిచూడండంటే మా అమ్మాయినిచూడమనీ, అల్లుడుగారూ! మమ్మలను మరిచిపోయారా అంటే మమ్మలను మరిచిపోయారా అని నా ముక్కూ మొఖం ఎరుగని వేశ్యామాతలు నన్ను పలుకరిస్తూ వుంటే నారక్తం వుడికిపోయేది.

లొట్ట పెదిమెలు, డొర్ర ముక్కులు, డోలుకడుపులు వేసుకుని ప్రత్యక్షరాక్షసులవలె నా వెంటబడే యీబృందాన్ని చూస్తే నాకు అసహ్యంవేసి వెధవపని మానేద్దామా అనిపించేది కాని ఒక చక్కని చుక్క కనుపించకపోతుందా, నాశ్రమ ఫలించకపోతుందా అన్న ఆశతో ఆవీధులవెంట తిరుగుతూవున్నా. ఎక్కేగుమ్మం దిగే గుమ్మం. ఇంటింటా హారుమోనియమ్‌లు కుయికుయిమంటూ వుండేవి. కాని ఆశ్రుతి ననుసరించి వచ్చే స్వరాలు వింటే అసభ్యముగా వుండేది.

కాని ఒక గుమ్మంలో అడుగు పెట్టేసరికి నాకన్ను చెదిరిపోయింది. ఏదో మెరుపు మెరిసినట్లైంది. తళుకు బెళుకులతో తళతళలాడే ఒక జవ్వని ఎదురైయింది. అది భూలోకమో, స్వర్గలోకమో అన్నట్టు భ్రమ కలిగింది. ఆమె కేవలం రంభో, వూర్వశో, లేక తిలోత్తమో అయివుండాలనిపించింది. ఆమె కన్నుల తళతళలు, జుత్తు నిగనిగలు, నడక సొగసూ, అంగముల పొంపూ అన్నీ నన్ను పాశంవేసి ముందుకు లాగాయి. ఆకలిగొన్న కుక్కవలె లోపలకు

## పిల్లల నడక, పలుకు

అనుభవజ్ఞురాలుకాని తల్లి తన బిడ్డ ఏడాదికి ఎదురువడవకపోయినా, పద్ధెనిమిది మాసాల వయస్సులో పలకకపోయినా చాలా బెంగపెట్టుకుంటుంది.

కాని అట్లా బెంగపెట్టుకోవలసిన అవసరం ఎంతమాత్రమూ లేదు.

నడకవిషయంలోనూ, పలుకు విషయంలోనూ పిల్లలు అనేకతరహాలుగా వుంటూవుంటారు.

కాబట్టి అందరూ ఒకే ఈడున నడవాలనీ, ఒకేఈడున మాటలాడాలనీ కోరడం అంత సహజమైందికాదు.

ఇంకోసంగతి ఏమిటంటే పిల్లలు నడవాలనీ, మాటలాడాలనీ అభిలాష చూపించనిదే వారిచేత బలవంతాన ఆ పనులు చేయించదలచడం అంత మంచిది కాదు.

రెండేళ్ళునిండబోతున్నా పిల్లడు మాటలాడకపోతే తల్లి అంత బెంగపెట్టుకోవలసిన పనిలేదు.

పెందరాలే నడక నేర్చుకున్న పిల్లడు ఆలస్యంగా మాటలాడడం—పెందరాలే మాటలాడ్డం నేర్చుకున్న పిల్లడు ఆలస్యంగా నడవడం సర్వసాధారణమై వుంటుంది.

అయితే పిల్లల్ని బలవంతాన మాట్లాడించ ప్రయత్నించి వారి మెదడుకు అకాలంలో చురుకుపుట్టించడం అంత మంచిది కాకపోయినా అప్పుడప్పుడు నెమ్మదిగా వారికి మాటలు నేర్పడం కోరతగింది.

మాటలు నెమ్మదిగా అభ్యాసం చేయాలి.

మనుష్యుల్ని, వస్తువుల్ని గుర్తుపట్టడం నేర్పాలి.

అతనితో ఆదేమాటలు నెమ్మదిగానూ, స్పష్టంగానూ ఉచ్చరించాలి.

అట్టి పిల్లలకు వారికి బాగా పరిచితమైన్న వస్తువులు, జంతువులు మొదలయిన వాని బొమ్మలుగల పుస్తకాలు చూపిస్తూ వాని ఆనమాళ్లు చెబుతూవుండాలి.

బయట తిప్పేటప్పుడు చెట్లు, పక్షులు మొదలయిన వాని గుర్తుపట్టిస్తూ వుండాలి.

మాటలురావడం ఆలస్యమైన పిల్లల వద్ద పెద్దవారు చిన్నపిల్లలవలె ముద్దుమాటలు ఎప్పుడూ పలకకూడదు.

పిల్లలకు పెద్దవాళ్లు మాట్లాడుతూ వుంటే వినడం సరదాగా వుంటుంది. అయితే సరదాగావుంటుందికదా అని ఎక్కువగా మాటలాడి వారిని విసిగించకూడదు.

త్వరగా మాట్లాడి మెదడును ఉద్రిక్తపరుచుకునే పిల్లడికంటె ఆలస్యంగా మాట్లాడి మెదడును తాజాస్థితిలో వుంచుకునే పిల్లడే తెలివైనవాడవుతాడు.

ప్రవేశించాను. ఆమె మందహాసం చేస్తూ ఏవూరండి ? పంతులు గారూ, ఏదీకాని వేళ దయచేశారు అంది.

నేను ఆమె సౌందర్యంచూసి ముగ్ధుణ్ణైపోయాను. ఆమె నన్ను ప్రశ్నించేవరకూ, నాకు స్పృహ రానేలేదు. నే నెక్కడో ఊహా ప్రపంచంలో తిరుగుతున్నాను. ఆమె పంతులుగారు పరధ్యానంలో వున్నట్టుందే అంది. ఆమాటలు ములుకులై గ్రుచ్చుకోగా నాకు తెలివివచ్చింది. మాది బెజవాడ అన్నాను.

అయితే తమరేపనిమీద యిక్కడకు విజయంచేశారు బాబూ అన్నది ఒకమూల గుమ్మంలో కూచున్న వేశ్యమాత.

'అదేమిటమ్మా అల్లా అడుగుతావు- యువకులు, రసికులు మన యింటికి ఎందుకువస్తారూ'...అని ఏమో చెప్పబోయింది ఆ ఇందుముఖి. నేను వచ్చిన పనిని వీరు వేరుగా భావిస్తున్నారని ఇక ఆలస్యంచేస్తే కథ చెడుతుందని 'అబ్బెబ్బే! నేను రసికుడుగా యీఆంధ్రాపారిస్ రాలేదు. ఉద్యోగరీత్యా వచ్చా'నన్నాను. ఏమి ఉద్యోగం అల్లుడుగారూ అంటూ వరుస కలపడం మొదలుపెట్టింది ఆపిల్లల కోడి—ఆ ప్రౌఢాంగనకు అడ్డంగా వచ్చి నిలబడి. ఆ పిల్లకు సుమారు 20 ఏళ్లు వుంటాయి.

ఇక ఆలస్యంచేస్తే సుతిమించుతుందని, బాగుండదని నాప్రవర నేను ఏకరవు పెట్టాను- ఆమెను సినిమాలో నటిగా బుక్ చేయడానికి వచ్చానని. ఎంత జీతంయిస్తే అందులో చేరడానికి వారికి యిష్టమో చెప్పమని బలవంత పెట్టాను. ఈపాటికూడా కూడా దొరక్కుండా చేయడానికా మమ్మలను సినిమాలో జేర్పడానికి సిద్ధమయ్యావు బాబూ యిల్లా బ్రతకనీయి. మీవంటివారెవరైనా దొరక్కపోతారా! పది రూపాయ

# తేయాకు పుట్టుక ఇండియాలో

క్రీస్తు పూర్వపురోజుల్లో చైనాలో తేయాకు గుర్తింపబడివుండలేదు.

కాని కాలక్రమాన్ని చైనీయులు తేయాకు వాడకానికి అలవాటుపడ్డారు.

చవకలుగావుండే నీళ్లు మంచినీళ్లుగా వుపయోగించడంవల్ల కలిగే దోషాన్ని పోకార్చడానికి, మందంగావుండే సమయాల్లో ఉత్సాహోద్రేకాలు కలగడానికి చైనావారు తేయాకు పానీయాన్ని తరుచు వుపయోగిస్తూవుండేవారు.

తేయాకుకు అసలు జన్మస్థానం ఏది? ఇండియాయా? లేక, చైనాయా ?

ఈ విషయంలో రాద్ధాంత సిద్ధాంతాలు చాలా జరిగాయి.

ఇది ఇండియాలోనే పుట్టిందనడానికి నిదర్శనంగా హిందువులు ఒక కథ చెబుతారు.

పూర్వం ఒకానొకప్పుడు ఒక ఋషీశ్వరుడు వుండేవాడు. అతడు తొమ్మిదేళ్లు నిద్రపోననే వ్రతం పట్టాడు. ఆ తొమ్మిది సంవత్సరాలూ అతడు తేయాకు పానీయాన్ని ఉపయోగిస్తూ వుండేవాడు. దాని సాయంవల్ల ఆ ఋషీశ్వరుడు తన వ్రతం జయప్రదంగా పరిసమాప్తి నొందించుకున్నాడు.

ఆతొమ్మిది సంవత్సరాల అనంతరం ఆ ఋషీశ్వరుడు తేయాకును చీనాకు కొనిపోయాడు.

అప్పటినుంచి చీనాలో తేయాకు పానీయం విశేషవ్యాప్తిని పొందింది.

ఈ కథయొక్క సత్యాసత్యాలు ఎట్టివైనా ప్రపంచంలో ప్రప్రథమంలో తేయాకు పానీయానికి విశేషంగా అలవాటుపడ్డవారు చైనావారే అనడం కాదనరానిది.

తేయాకు పానీయాన్ని చైనావారు అత్యంత పూజ్యభావంతో చూస్తారు. క్రీస్తుశకం నాలుగోశతాబ్దినుంచీ అది చీనాకవుల కవితావస్తువై విశేష గౌరవాన్ని అందుతూ వుంది.

తేయాకు పానీయపు ఆచారాన్ని చీనానుండి జపాన్ ఏడో శతాబ్దిలో గ్రహించింది.

అప్పటినుంచి ఇప్పటివరకు తేయాకు ఉపయోగంలో చీనా, జపాన్ దేశాలు ప్రపంచంలో అగ్రస్థానాన్ని వహిస్తూ వున్నాయి.

లు రాకపోతాయా! అంది వేశ్య మాత. మాబోటివాళ్ళకు సినిమా లేంటి, వద్దుబాబు అంది ఆమెతల్లి.

సినీమాలకు మంచిభావివుందనీ, అందులో యీ ప్రథమదివసాలలోనే పాల్గొంటే ముందుముందు పేరుప్రతిష్ఠలు అఖండంగా వస్తాయనీ నచ్చచెప్పాను.

నేనుపెట్టిన నక్కాశలకు ఉప్పొంగిపోయింది పిల్ల. ఆమెకు మాత్రం వుబలాటంగానే వుంది. తారనైపోదామని ఆమెకు పూర్తిగా కోరికపుట్టింది. డబ్బు లేకండా కలకత్తాలోను, మదరాసులోను తారలుపడే తంటాలు ఆమెకేం తెలుస్తాయి? ఆపల్లంలో దిగితేగాని లోతు ఎవరికి తెలుస్తుంది? పంతులుగారు ప్రత్యక్షదైవంలా మనింటికివచ్చి మనలను అందలమెక్కిస్తానంటూవుంటే వద్దంటావేమిటమ్మా పిచ్చిదానా! యీకులవృత్తికన్నా ఆవృత్తి మంచిది కాదుటే అంది. ఆయువతి అంగీకారాన్ని పురస్కరించుకొని ఆమె ఫొటోతీసుకొని ఆనాటికి నేను మావూరు జేరుకొన్నాను. వెంటనే మాకలకత్తా ఆఫీసుకు ఆఫొటో పంపించాను. అవకాశం చిక్కినప్పుడల్లా మా ఆవిడవద్ద యింక ఆయువతినిగూర్చి అనేక చిత్రచిత్ర వర్ణనలు చేయడం మొదలు పెట్టాను. మీరు నాయకపాత్రకికాని తయారు అవుతున్నారా ఏమిటండోయి అంది మాఆవిడ.

ఆమెపేరు ఇంతవరకు చెప్పడం మరిచాను. కాంచనలత అని చెప్పింది. ఆమె శరీరచ్ఛాయ పదారోవన్నె బంగారాన్ని మించి వుంటుంది. ప్రబంధాల్లో వర్ణించిన వరూథినిలాగా, ఊర్వసిలాగా వుంటుంది. కాముకుడైన ప్రతి యువకుని వుడికెత్తిస్తుందామె ప్రతి అవయవంకూడాను. ఆభూలోకసుందరి దర్శనభాగ్యం నాకు ఈ వుద్యోగభాగ్యంవల్ల లభించింది కదా అని పరిపరివిధాల సంతోషభరితుణ్ణయ్యాను.

ఒకవారం రోజులకే కలకత్తానుంచి నాలేఖకు జవాబు వచ్చింది. నెలకుమూడువేలు యివ్వడానికి ఒక సంవత్సరంపాటు వారి చెప్పుచేతలలో వుండటానికి యిష్టపడితే ఆమెచేత ఎగ్రిమెంటు వ్రాయించుకోమని అనుమతి యిచ్చారు మా కంపెనీవారు. ఇంత చక్కని చుక్కను వెతికినందుకు నాకు జీతంకూడా పెంచారు.

సరేనని మరునాడు ఉదయాన్నే ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాను–ఈ శుభవార్త వారలకు తెలియజేసి వద్దామని. జాగ్రత్తగా వెళ్ళిరండోయని నాభార్య నన్ను హెచ్చరించింది– నామనః ప్రవృత్తిలో మార్పు కలుగుతుందేమోఅన్న భయంచేత. కాని నాకేమీ ఆందోళన కలుగలేదు. నాశీలానికి భంగం వస్తుందని నేను అనుకోలేదు.

తెనాలి వెళ్ళేసరికి సుమారు

ఆంధ్ర వారపత్రికలో

1941 ఆగస్టు 27–వ తేది

ఆకుకూరలు : "ఆంధ్రభూమి బుక్కుడిపో (సేపేరి, మదరాసు) వారి ప్రచురణం. ఇందులో అవిసె, ఉస్తి, వేప, కరివేప మొదలయిన 31 రకాల ఆకుకూరలను గురించిన వివరాలున్నవి. ఆ కూరజాతులలో ఎన్ని భేదాలున్నదీ, ఆరోగ్యరీత్యా వాటి వాటిని తయారుచేయదగిన పద్ధతులూ ఇందులో చెప్పబడిఉన్నవి. ఇందులో ఉన్న విషయాలు కొద్దిభాగం మన ఆడవాళ్ళకు సహితం తెలిసినవే అయినప్పటికీ, ఈ 31 రకాల కూరలూ అన్నిచోట్లా సులభంగా దొరకేవి కావనప్పటికీ ఇందులో ఉన్న విషయాలు అందరూ తెలుసుకోదగినవనేది నిర్వివాదాంశం. పావుసైజున 16 పేజీలు. కావలిసినవారు రెండణాల బిళ్ళలు పంపితే, ఆపుస్తకం పంపుతారు."

ఆకుకూరలు : ఒకప్రతి రెండు అణాలు

పదిగంట లయింది. బండిదిగి సామాను ఒక హోటలులో చేర్చేసి తిన్నగా ఆ కాంచనలతయింటికి వెళ్లాను. నన్నుచూడగానే 'ఏమైయిందండి పంతులుగారూ'అని అతి ఆతురతతో అడిగింది ద్వారంవద్ద నుంచునివున్న ఆసుందరి. కాయూ పండా అల్లుడుగారూ అంది లోపల నుంచి ఆమె తల్లి. పండే ననేసరికి ఉప్పొంగిపోయారా పడతులిద్దరూ. పిచ్చాపాటి కొంచెం ముచ్చటించుకొని అసలు కథలోకి దిగాం. ఎగ్రిమెంటు వ్రాయమని కోరాను. అంతా పూర్తి అయింది. సంతకం చేయమని కోరాను. అంతవరకూ ఏమీ అడ్డుచెప్పని ఆచంద్రముఖి సాయంకాలం మావాళ్ళు వస్తారు వారిని కనుక్కొని సంతకంచేస్తాను అని అడ్డుపుల్ల వేసింది. సాయంత్రం దాకా వాయిదా వేయడంవల్ల ఆనాడు నా ప్రయాణానికి అడ్డుపడింది.

సరే రాత్రేనా పూర్తిచేసి పంపితే తెల్లారగట్ట బండిలో తప్పకుండా వెళ్లాలి అన్నాను.

పనిపూర్తి అయాక మీరు ఎప్పుడు వెడితేఏం పంతులుగారూ అంది మాత.

రాత్రి మీరుకూడా యిక్కడకు వచ్చెయ్యండి వారితో మాట్లాడుదురుగాని అంది, ఆమె. నేను నిజమే ననుకున్నా. ఇన్నిసారులు వచ్చినా నాకొక మొగపురుగూ కనుపించ లేదే, నిజంగా వున్నారా అనిపించింది. కాని యిలాంటి వాళ్ళకు ఎవరో ఒకడు పక్షీంద్రుడు వుంటాడని నిర్ధారణ చేసుకొని సరే నన్నాను.

ఆరోజున కొంచెం పెందరాళే హోటల్లో భోజనంచేసి అటు ఇటు తిరిగి సుమారు 8 గంటలకు ఆమె యిల్లుచేరాను. ఇల్లంతా మల్లిపూవుల వాసనతో ఘుమఘుమలాడిపోతోంది. ఆసువాసన నాకు మైకం తెచ్చిపెడుతోంది. అల్లుడుగారూ ఇల్లాకూర్చోండని సావడికి దక్షిణభాగాన్ని వున్న గదిలో ఒక కుర్చీ చూపించింది మాత. ఆగదిలో ఒక పందిరిమంచంవుంది. అది శోభనంగదిలావుంది. ఒకమూల అగరువత్తులు వెలుగుతూవున్నాయి. కిటికీలోనుంచి చంద్రుడు నాకేసిచూసి పకపకా నవ్వుతున్నాడు అత డెందుకు నవ్వాడో నాకప్పుడు తెలియలేదు.

దక్షిణంవైపు దొడ్డిలోనుంచి సంపెంగపుష్పంయొక్క సౌరభం గదిలోని మల్లిపూవుల సుగంధాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది. ఆపోట్లాటవల్ల నాకు మధ్యను ఉక్కిరి బిక్కిరి అయింది. ఆమె తల్లి చూపిన కుర్చీలో చతికిలబడి ఏదో ఆలోచనలో మునిగిపోయాను. నా జీవితాశయములన్నీ ఒక్కసారిగా నాకళ్ళముందు పరుగెత్తిపోయాయి, ఒక పడతికై వేచివుండవలసిన అవస్థ పట్టిందికదా అనుకుంటూ వున్నాను.

ఇంతలో బంతిపువ్వురంగు చీర, సిలిరంగు జాకట్టు తొడుక్కొని పింగాణీ పళ్ళెంలో ఒక మినపసున్ని వుండ ఒక కంచుగ్లాసుతో పాలు పట్టుకుని జగన్మోహినిలా నాముందు నిలచింది కాంచనలత. పంతులుగారూ ఫలహారం తీసుకోండి అంది, అతిమృదువుగా. ఆమె పలుకులో అమృత మొలుకుతూ వుంది. ఫలహారానికేం తొందర, యిప్పుడే భోజనంచేసివచ్చాను, వారు వచ్చారా, కనుక్కున్నారా అన్నాను ఆతురతతో. నాగుండెలు అంత వేగంగా ఎన్నడూ కొట్టుకోలేదు. మెల్లు పరుగెత్తుతున్నట్టుగా వుంది కాని ధైర్యంగా, గంభీరంగా మాత్రం వున్నాను.

చెపుతాను ముందు ఫలహారం కానీయండంది. తప్పనిసరిగా ఆమె

---

## కళ్లు తెరిచే నిద్ర

కుందేలు కళ్లుతెరిచే నిద్రపోతుంది. ఏమంటే దానికళ్ళకు రెప్పలు లేవు.

రెప్పలకు బదులుగా నిద్రపోయేటప్పుడు దానికళ్ళు కప్పడానికి పలచటి చర్మం వుంటుంది.

కుందేలు చూడవలసిన అవకాశం కలగడంతోటే ఆపొర దాని అంతట అది ముడుచుకుని కంటిమూలకు అమరిపోతుంది.

అప్పుడు మాత తొలగిన కుందేలు కళ్ళకు దృష్టిబాగా ఆనుతుంది.

ఇట్టి ఏర్పాటు కొన్నిరకాల పక్షులకు కూడా వుంది.

బలవంతంవల్ల కొంచెంగా ఫలహారంచేసి పాలుత్రాగుతూవున్నా. ఆమె తమలపాకులకు సున్నంరాసి ఈనెలుతీసి చిలకలుచుడుతూవుంది– నాకు ఎదురుగావున్న పందిరిమంచాన జేరబడి. అప్పటి ఆమె వయ్యారం నపుంసకునికి కూడా రేకెత్తిస్తుందంటే నమ్మండి. అలాంటప్పుడు ఉప్పూకారం తినే నావంటివాని సంగతి వేరే చెప్పాలా :

కాని నేను పాలుత్రాగుతూవుండగా ఆమె ఏదోమాట్లాడుతూనేవుంది. నాకు వళ్ళంతా గగుర్పాటు పొందుతోవుంది.

పంతులుగారు చూపిన ఆదరానికి మాబోటి బీదవారు ఏమి యివ్వగలరు అంటూ మొదలుపెట్టింది.

నీనుండి ఏమీ ఆశించి ఈపని చేయలేదు. నా ఉద్యోగరీత్యా నా బాధ్యత నెరవేర్చుకున్నాను. యిందులో నాఘనత ఏముందని అన్నాను.

ఎంతమంది ఉద్యోగస్తులు వేలు జీతాలు తీస్తూవున్నా చిన్న చిన్న ఉపకారాలకు కాంతా కనకములను లంచంగా పుచ్చుకోడంలేదు? ఉద్యోగాలకోసం భార్యలనే అర్పించేవారుకూడా వున్నారని కథలు ఎన్నిలేవు! అసలు భగవంతుడికేనా నైవేద్యం పెట్టందే భక్తులమొర వినడంటే మానవులసంగతి చెప్పాలా. అలాంటప్పుడు మీరు మీ అంతట నాయింటికివచ్చి నన్ను తారగా నభోమణిమండలానికి ఎత్తివేస్తున్నారంటే నాభాగ్యమేమని చెప్పను. మీ ఉపకారానికి నేనేమిప్రత్యుపకారం చేయగలను? నా శరీరంకోసి చెప్పులు కుట్టించియిచ్చినా మీ ఋణం తీర్చుకోలేను సుమండి.

అయినా కొండంత దేవునకు కొండంతపత్రి తేగలవారెవరుంటారు. ఏదో యథాశక్తి అన్నారు కదా! మాకున్నది యీతాంబూలంతోడిమ ఒకటే నంటూ నావెనుక పాటునవచ్చి ఆ చిలకలను నోటికి అందిచ్చింది. ఆమె శరీరం నా శరీరానికి తగిలేసరికి నేను పరవశుణ్ణయ్యాను. ఆమె పెదవులు నా పెదవులు కలిసిపోయాయి. నా చేతులు ఆమె మెడను చుట్టుకుపోయాయి. ఆమె ఎట్లా నన్ను లేవనెత్తి ఆమంచంమీదకు చేర్చిందో నాకు తెలియదు. దేవలోకంలో విహరించినట్టు అయింది. నాకు. స్పృహవచ్చేసరికి ఆమె కౌగిటలో పడుకుని వున్నాను. ఆమె అర్థనిమీలితనేత్రాలతో నన్ను కౌగిలించుకుని నిద్రిస్తోంది.

చంద్రుడు ఆమె ముఖంమీద తేరిపారచూస్తున్నాడు, ఆదక్షిణపు కిటికీలోనుంచి వోరగా.

ఆమరునాడు అవూరిలో నా పేరు జలతైలబిందువై పాకిపోయింది. ఆమెపేరుతో నాపేరు కూడా జతపరిచారు లోకులు కాకులై. నేను బెజవాడ వెళ్ళాక నాభార్యకూడా నన్ను అనుమానించింది.

అప్పటినుంచి ఇప్పటివరకూ నేను వ్యభిచారినా అన్న సంశయం నన్ను వేధిస్తూనేవుంది. కాంచనలత ఇప్పుడు సుప్రసిద్ధ తార అయింది. కాని ఆమెకు నాయెడల పూర్వపు విశ్వాసం పూర్తిగా వుంది. అయితేనేం? లోకులదృష్టిలో నేను వ్యభిచారి నే!

---

## పెళ్లిచవకతనం

ఏవిధమైన తరిఫీయతుకాని అక్కరలేకుండా ప్రతివారు అవలంబించే వృత్తి వివాహం.

ఒకబట్ట కొనుక్కోడానికి, ఒక ఇల్లు అద్దెకు కుదుర్చుకోడానికి మనం ఎంతో ఆలోచిస్తాము.

కాని వివాహవిషయంలో అట్లాకాదు. పెద్ద ఆలోచన ఏమీ లేకుండా ప్రతివారు పెళ్ళిచేసుకుని పిల్లల్ని కనేస్తారు.

---

## దమ్మిడీ అభివృద్ధి

మొదటినాడు ఒకదమ్మిడీతో ప్రారంభించి గతదినాన్ని ఇచ్చినదానికి మరునాడు రెట్టింపుపైకమిచ్చేఏర్పాటు చేసుకున్నావనుకో. ఆ ఏర్పాటు ప్రకారం నీవు ముప్ఫయిరోజుల ఆఖరికి ఎంత మొత్తం ఈయవలసివస్తుందో తెలుసునా?

యాభైఐదు లక్షల తొంభైరెండువేల, నాలుగువందల ఐదురూపాయల ఐదు అణాల మూడు దమ్మిడీలు ఈయవలసివస్తుంది.